తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
5 డిసెంబర్ 2025
పేజీలు : 08



# సీఎం నోట టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మాట



- త్వరలో ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం
- ఇంద్రవెల్లిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం
- బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- 18.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** సీఎం నోట టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అనే మాట వచ్చింది. ఎందుకంటే జిల్లా కేంద్రానికి కొద్ది కిలో మీటర్ల దూరంలో ఉన్న మహారాష్ట్ర టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఉన్న నేపథ్యంలో దేశం నలు మూలల నుంచి ఎందరో మంది పర్యాటకులు ప్రతి నిత్యం జిల్లా మీదుగా వాహనాల్లో వస్తూ పోతుంటారని, అదే విధంగా వ్యాపార నిమిత్తం వ్యాపారులు కూడ ఈ జిల్లా నుంచే వెళ్తారని కావున జిల్లా కేంద్రంలో ఎయిర్పోర్ట్ నిర్మాణం చేసి విమాన సర్వీసులు నడిపిస్తే ఇక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరకడమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అందుకే త్వరలో జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని పనులు కూడ త్వరలో ప్రారంభిస్తామని సభలో తెలిపారు.



వార్త మెయిన్ 3లో

## కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి



### పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

**నిర్మల్ బ్యూరో, డిసెంబర్4 (జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్,అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బిసి,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహ రెడ్డి,హార్టికల్చర్ అధికారి రమణ, ఎల్డీఎం రామ్ గోపాల్,కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెక్కిరిస్తున్న పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యం!

- సామూహిక మూత్రశాలలు నిర్మించారు కానీ నిర్వహణ మరిచారు
- లక్షలాది రూపాయల సొమ్ము వృధా పాలు
- నిర్లక్ష్యపు వైఖరిలో పంచాయతీరాజ్ అధికారులు
- నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా దర్శనమిస్తున్న మరుగుదొడ్లు

వార్త మెయిన్ 7లో



## సాయిబాబా ఆలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**నిర్మల్ రూరల్,డిసెంబర్4(జనం సాక్షి) :** దత్త జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఐదున్నర గంటలకు సాయిబాబా,దత్తాత్రేయ స్వామి విగ్రహ మూర్తులకు పంచామృత అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా పట్టణ, పరిసరాల ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తుల కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 48 గంటలుగా కొనసాగిన



సాయినామ సంకీర్తన కార్యక్రమం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సాయి సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దత్త జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భూమయ్య, చైర్మన్ బురాజ్,సేవా సమితి సభ్యులు ఉప్పుల నందు, జిందం గోవర్ధన్, శివకుమార్,ఈశ్వర్, గంగాధర్, నారాయణరెడ్డి, కోల శంకర్, ప్రకాష్ గౌడ్, హరి, పరమేశ్వర్, జొన్నల మనోహర్,పాతర్ల శ్రీనివాస్, రేఖ,రుక్మిణి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో సాయి భక్తులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ముందున్న పసర సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర



**గోవిందరావుపేటడిసెంబర్ 04(జనంసాక్షి):**పసర గ్రామపంచాయతీ సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ లు ప్రచారంలో ముందుకు దూసుకుపో తున్నారు. గురువారం పసర గ్రామపంచాయతీ పరిధిలోని సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోరుతూ వందలా దిమంది సనప దేవేంద్ర రాజేషులకు మద్దతుగా దళితవాడ నుండి పాతూరు మీదుగా రెడ్డి బజార్ కలుపుకొని జాతీయ రహదారిపై వినూత్న విస్తృత ప్రచారం నిర్వహించారు.
కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్య దర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థి గెలవడం ద్వారా గ్రామంలో సామరస్యత ఉంటుందని గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ సౌమ్యుడు నీతి నిజాయితీకి మారు పేరుగా ఉండే సనప దేవేంద్ర రాజేష్ లను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశాడు.రాజేష్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటాడని ఆయన తెలిపారు.మూతపడిన లివాటర్ ప్లాంట్ పునరుద్ధరించడం జరుగుతుందని అన్నారులిలి ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### జిల్లా నోడల్ ఆఫీసర్ ఉన్యా నాయక్



**నడికూడ, డిసెంబర్ 4 (జనం సాక్షి):**నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం రోజున హన్మకొండ జిల్లా మానిటరింగ్ తనిఖీ బృందం సందర్శించారు.జిల్లా నోడల్ ఆఫీసర్ ఉన్యా నాయక్ పాఠశాలలో జరుగుతున్న బోధన అభ్యసన సామర్థ్యాలను, తరగతి వారిగా, విద్యార్థుల వారీగా పరిశీలించారు. ఫేస్ రికగ్నైజ్ సిస్టం పరిశీలించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, బోధన అభ్యసన సామాగ్రి, లైబ్రరీ, ఉపాధ్యాయుల డైరీ, యూనిట్ ప్లాన్, పాఠశాల భౌతిక వనరులను క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, వంటశాల, మూత్రశాలలను, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రికార్డ్స్, పాఠశాలలోని అన్ని రకాల రికార్డ్స్ ను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా మానిటరింగ్ బృందం నోడల్ ఆఫీసర్ ఉన్యా న్యాయక్ తో పాటు అనిల్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు రాజు కుమార్ ఉన్నారు.

## ఆర్కే 7 గనిని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియాలోని ఆర్కే7 గనినీ ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య,ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా గురువారం సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ ఆర్కే7 గనిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బుధవారం రోజు జరిగిన ప్రమాదంలో ఎస్ డి ఎల్ బండి కేబుల్ తాకి శ్రీనివాస్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయని,ఒకే లెవెల్లో రెండు ఎస్ డి ఎల్ యంత్రాలు నడపడం వల్ల ప్రమాదం జరిగిందని,రక్షణ అధికారి నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు.గనిలో కనీస రక్షణ చర్యలు లేవని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.కంపెనీ నిమిత్తం అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులను సర్ఫేస్లో విధులు పెట్టి అండర్ గ్రౌండ్ అలవెన్సు రికవరీ పెట్టి పెడుతుందని,రికవరీలు వెంటనే ఆపాలని ఆపకపోతే యాజమాన్యం పైన ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు,ఏరియా సెక్రటరీ సంపత్,ఫిట్ సెక్రెటరీ మారేపల్లి సారయ్య,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సదానందం,నాయకులు శంకర్,యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,డిసెంబర్ 04(జనంసాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రాయపర్తి మండలంలోని బందన్ పల్లి,ఏకే తండా,కోండపురం,గట్టికల్,సన్నురు, వెంకటేశ్వరపల్లి, జయరాం తండా(ఎస్),పన్యానాయక్ తండా,ఎర్రకుంట తండా,జింక్ రాం తండా,తెట్టేకుంట తండా,జేతురాం తండా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకై ఇంటి ఇంటికి ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇంటి ఇంటికి చేరవేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మెసం చేస్తుందని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వనివి అబద్ధపు హామీలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు గుర్తు వుంచుకొని ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ పార్టీ ఇంచార్జీలు,గ్రామ నాయకుల, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ యాకనారయణ,మండల పార్టీ మహిళ అధ్యక్షులు గజలపాటి నర్మదా,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,తాజా,మాజీ ముఖ్య నాయకులు,గ్రామ ఇంచార్జీలు,ప్రజలు పాల్గొన్నారు.

# భూక్య సుమలతను భారీ మెజారిటీతో గెలిపించాలి

### మంత్రి సీతక్క



**గోవిందరావుపేట డిసెంబర్ 04(జనంసాక్షి) :**పంచాయతీ ఎన్నికల్లో పసర పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూఖ్య సుమలతను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి సీతక్క శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పసర గ్రామం అంటే తనకు ఎంతో అభిమానం అని, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా అందరినీ సమంగా చూస్తుందని భూక్య సుమలత కి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తూ సర్పంచి అభ్యర్థిగా ఎంచుకోవడం జరిగింది అని, అలాగే పసర గ్రామ పంచాయతీకి ఇప్పటికే నాలుగు కోట్లతో సీసీ రోడ్లు మంజూరు చేశాం అని, ఇంకా ఎనబై రోడ్లు ఎన్నికల కోడ్ వల్ల ఆగిందని, లేకపోతే ఇప్పటికే పసర గ్రామంలో ప్రతి వీధి సీసీ రోడ్డుతో కళకళలాడేదని, కావున పసర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత ని ప్రజలందరూ ఆదరించి, ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పసర గ్రామం అంటే చౌరస్తా అంటే నాలుగు మండలాల కూడలి అన్నట్లు అందుకే పసర గ్రామం మీద ఇంకొద్దిగా దృష్టి పెడుతున్నానని, ఇంకా నాలుగు కోట్లు అయిన ఇచ్చి పసర గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు ములుగు నియోజకవర్గానికి 5000 తీసుకువచ్చానని, ఇంకా తీసుకువచ్చి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పటికే రెండు సార్లు సర్పంచ పదవి కోసం ఎన్నికల్లో నిలబడి ఓటమి చవి చూసి నష్టపోయింది అని, అయిన కూడా ప్రజలకు సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో మూడవ సారి బరిలో నిలిచింది అని, కాబట్టి ప్రజలందరూ ఒకసారి ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ బలపరిచిన సుమలత బంతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుకు దాసరి సుధాకర్, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి గార్లతో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన గజ్జి విష్ణు



**పరకాల, డిసెంబర్ 4 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జి విష్ణు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో తిరిగి గులాబీ గూటికి చేరారు.వారికి పార్టీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు .పార్టీలో చేరిన వారిలో గజ్జి విష్ణుతో పాటు మాజీ సర్పంచ్ గజ్జి సూరయ్య, గజ్జి ప్రతాప్, ప్రేమ్ సాగర్,సుభాష్,విష్ణు,బాబు,ప్రభు, బుస్స ఆనందం,సుధీర్,గోవిందు దేవేందర్,కచ్చకాయల క్రాంతి ,మేడిపెల్లి కోటి, శనిగరం రమేష్,గోపాల్,మంద కుమార్,అమ్మ కుమారస్వామి,దామెర రంజిత్,గజ్జి చంద్రపాల్, సిద్దు, అన్న చేరాలుతో పాటు 50 మందికిపైగా చేరారు.పార్టీలోని చేరిన అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రేస్ ప్రజలను మోసం చేసిందని,ఆ పార్టీ విధివిధానాలు నచ్చకనే ఆ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉండి కాపాడుకునాటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిపెల్లి సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి రాజు,మాజీ ఉప సర్పంచ్ మేడిపెల్లి సంజీవ,మాజీ వార్డు మెంబర్ పోతరాజు రాజు,నాయకులు శనిగరం సంజీవ,దామెర రాజు,గజ్జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి



## పారదర్శక పరిపాలనతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తగా ఏకగ్రీవమైన సర్పంచ్ లకు సూచి ంచారు. గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపురం మండలం బుద్దారం ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, పన్నెండు మంది ఏకగ్రీవ వార్డు సభ్యులు, రేగొండ మండలం కొత్తపల్లి(బీ) గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ బూతం రజిత రమేష్ లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా పూల బొకేలు అందించి కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ లకు శాలువాలు కప్పి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అవసరమైన చోట తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమురాజు భద్రయ్య కాంగ్రెస్ పార్టీలో చేరగా, భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఆశీర్వదించండి

## రామన్నగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## ఏగ్గడి కోటయ్య బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి



**ఏటూరునాగారం డిసెంబర్ 04(జనంసాక్షి).**మండలం లోని రామన్నగూడెం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎగ్గడి కోటయ్యను అధిష్టానం నియమించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎగ్గడి కోటయ్య మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని దేవతల ఆశీర్వాదం తీసుకొని 10వ వార్డు నుండి ప్రచారాన్ని కొనసాగించారు. రామన్నగూడెం గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని, ప్రజల కష్ట సుఖాల్లో వెన్నంటి ఉంటానని ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నా వంతు అభివృధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇట్టెం నాగరాజు, మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, మాజీ ఎంపిటిసి అల్లి సుమలత శ్రీనివాస్, సీనియర్ నాయకులు నామని రాజు, చిట్టెం ఆదినారాయణ, పళ్ళ మాణిక్యం, ఇట్టెం శంకర్, కారం పోశాలు, కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు నామినేషన్ దాఖలు చేసిన జాదవ్ విజయకుమార్



**నెరడిగొండ డిసెంబర్ 4 (జనం సాక్షి):**మండలంలోని వాగ్దరి గ్రామ పంచాయతీ కి చెందిన జాధవ్ విజయకుంమర్ మూడోదశ నామినేషన్లో భాగంగా రెండవ రోజు కుమారి గ్రామ నామినేషన్ సెంటర్ కు గ్రామ ప్రజలతో భాజా భజంత్రీలతోగ్రామపంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు,జాదవ్ విజయకుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు అక్కచెల్లెళ్లు నన్ను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని,గ్రామానికి సంబంధించిన ఏ సమస్యలు వచ్చిన ముందుండి తీరుస్తానని,గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువత ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు



**నెరడిగొండ డిసెంబర్4(జనంసాక్షి):**మండలంలోని బుద్దికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కళ్లెం నరోత్తం రెడ్డి,ఆన్ రెడ్డి లక్ష్మరెడ్డి,నల్ల నరేష్ రెడ్డిలు బుధవారం రోజున సీఎం పర్యటన ఉండగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి ఆదిలాబాద్ లో సభ నిర్వహించారని ఆ సభతో స్థానిక ఎన్నికల్లో ఒరిగేదేమీ లేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ సీఎం జిల్లాను దత్తత తీసుకున్నారని చెప్పి రెండేళ్లు పూర్తయినా ఇంకా జిల్లాపై క్లారిటీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,లవకుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

## నార్వాయి పేటలో అడవి పంది మాసం పట్టివేత

**బెల్లంపల్లి, డిసెంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నెన్నెల మండలం నర్వాయి పేట గ్రామంలో అడవి పందిని వేటాడినట్లు అటవీ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే అటవీ అధికారులు గ్రామంలో తనిఖీలు చేపట్టాగా వండిన అడవి పంది మాంసం లభించినట్లు అటవీ అధికారులు తెలిపారు. కాగా అడవి పంది వేటపై ఫారెస్ట్ రేంజ్ అధికారి పూర్ణ చందర్ వివరణ కోరగా అడవి పంది వండిన మాంసం దొరికిందని, తమ సిబ్బంది పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# దత్త జయంతి సందర్భంగా సాయిభోజన్, దుప్పట్ల పంపిణీ



**బెల్లంపల్లి, డిసెంబర్ 4, (జనంసాక్షి)**దత్తాత్రేయుడి ఐదవ అవతారం అయినా శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో శ్రీ దత్త జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గర్భిణులు బాలింతలు డయాసిస్ రోగులు అన్నార్తులు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.– బాలింతలకు దుప్పట్లు పంపిణీ. బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో ప్రస్తుత చలికాలం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఈ మేరకు చొరవ తీసుకొని దాతల సహకారంతో దుప్పట్లు కొనుగోలు చేసి ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు దుప్పట్లు పంచిపెట్టారు. తమ అవసరాన్ని గుర్తించి చక్కని దుప్పట్లు పంచిపెట్టిన ట్రస్ట్ వారికి ఈ సందర్భంగా అక్కడి బాలింతలు గర్భిణీలు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయినాథుని ఆశీర్వచన... బాయిజమ్మ ఆలోచన...ట్రస్ట్ ఆచరణ...ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని, సేవా మార్గాన్ని బోధించిన సాయినాథుని ఆశీర్వాదంతో ఆకలితో అలమటించే సాటివారి కడుపు నింపాలనే బాయిజమ్మ ఆలోచనతో వారి మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలను ఆచరిస్తున్నట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలిపారు. వివిధ పండుగలను, ప్రత్యేక దినోత్సవాలను పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. నిత్య అన్నదానంతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహా అన్నదానం, పలు సందర్భాలలో గిరిజన, కడు పేదరిక గ్రామాలలో అన్నదానం, దుప్పట్ల పంపిణి, బట్టల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అన్నదానం చేద్దాం కలిసిరండి.ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పి తిరుపతి, డి మధుకర్, డి మారుతి, ఎం ప్రవీణ్, బి మహేష్, ఎస్డి షహీన్, జి వెంకటేష్, సుమలత, నల్ల శ్రీనివాస్, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## శానిటరీ ప్యాడ్ల పంపిణీ & మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన కార్యక్రమం



**ములుగు,డిసెంబర్04(జనం సాక్షి):**జనని ఫౌండేషన్,ములుగు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల(ఎహెచ్ఎస్, కెజిబివి)లో బాలికల కోసం మాసిక శుద్ధి అవగాహన కార్యక్రమం మరియు శానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం బాలికల్లో మాసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం మరియు సామాజిక అపోహలను నివారించడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడీపిఓ శిరీష బాలికలకు మాసిక శుద్ధి యొక్క ప్రాముఖ్యత,ఆరోగ్యకరమైన అలవాట్లు, ధైర్యంగా ఉండటం మరియు విద్యను కొనసాగించడం పై విలువైన సందేశాన్ని అందించారు. మాసికధర్మాన్ని అశుభంగా భావించే తప్పుడు నమ్మకాల్ని తొలగించాలని ఆమె పిలుపునిచ్చారు. జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. రాజా మాసికకాలంలో వాడే శానిటరీ ప్యాడ్ల సరైన విధానం,పరిశుభ్రత,సురక్షిత పారవేత, మరియు ప్రతి బాలికకు వీటి అందుబాటును పెంపొందించే అవసరం గురించి వివరించారు .అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని బాలికలకు ఉచిత శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయబడ్డాయి. తద్వారా మాసికధర్మ సమయంలో పాఠశాలకు హాజరుకానివారి సంఖ్య తగ్గించడమే లక్ష్యం.

# రెండవ రోజూ...జోరుగా నామినేషన్లు



**మల్హర్,డిసెంబర్04(జనంసాక్షి)** స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలో మూడవ విడత నామినేషన్లు రెండవ రోజు జోరుగా కొనసాగాయి. తాడిచెర్ల ,పెద్దతూండ్ల, వళ్లెంకుంట, కొయ్యూర్, ఆన్సాన్ పల్లి క్లస్టర్లలో మొత్తం సర్పంచ్ లుగా 45, వార్డు సభ్యులుగా 60 నామినేషన్ దాఖలాలు చేశారు.నామినేషన్ దాఖలాలు చేసిన వారిలో తాడిచెర్ల సర్పంచ్ గా బండి స్వామి,రావుల కల్పన-మొగిలి,పెద్దతూండ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బండారి నర్సింగరావు, మల్లారం సర్పంచ్ అభ్యర్థిగా సుంకు రాము,తాడిచెర్ల 1వ వార్డు సభ్యుడుగా బొబ్బిలి అనూష,5వ వార్డు సభ్యుడుగా వేద వ్యాస్,4వ వార్డు సభ్యుడిగా కేసారపు రాజయ్య, 13వ వార్డు సభ్యుడిగా ఇందారపు చెంద్రయ్య తోపాటు పలువురు నామినేషన్లు వేశారు.

## చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల జాబితా

**చెన్నారావుపేట, డిసెంబర్ 4(జనం సాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలంలో గ్రామాల వారిగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మండల ఎన్నికల కన్వీనర్లు చింతల సాంబ రెడ్డి, గంధం నరేందర్ లు గురువారం ప్రకటించారు.పాపయ్యపేట - మజ్జిగ రాంబాబు, తిమ్మరాయిన్ పహాడ్ - బోడ సేనియా, ధర్మ తండా - బోడ రవి,అమ్ము తండా -బోడ వీరాసింగ్, బోజేర్వు - కుసుమ సతీష్,పుల్లయ్యబోడు - జాటోత్ పట్న,సూర్యపేట తండా - ధరావత్ సుగుణ, జోజిపేట నారాయణ తండా - లావుడ్య చందు,కాల్ నాయక్ తండా - బానోతు తిరుపతి,కొనాపురం - మైదం రాకేష్,ఎల్లయ్యగూడెం - జినుకల కనకమల్లు, చెరువుకొమ్ము తండా- భూక్యా మైభుసింగ్, 16 చింతల్ తండా- బానోతు విక్రమ్, తోపనగడ్డ తండా - బానోతు శారద,జీడిగడ్డ తండా - గుగులోత్ విజయ, అమీనాబాద్ - దార రంజిత్, అక్కల్ చెడ -%భూక్యా బుజ్జి, లింగగిరి - బుడిది పద్మ, బోడమాణిక్యం తండా - భూక్యా ఉమ, ఉప్పరపెల్లి - మేడిపల్లి సంధ్యలను నియమించినట్లు తెలిపారు.

# నూతన పోలీసు భవనాలను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి



**డిసెంబర్ 4(జనం సాక్షి ):**నిర్మల్ జిల్లాలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తన పర్యటనలో భాగంగా గురు వారం ఎల్లపల్లి వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది కొరకు నూతనంగా నిర్మించిన భవనా లను ప్రారంభించారు .పోలీసు సిబ్బం దికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ నిర్మాణాలు, భవిష్యత్‌లో నిర్మల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయనున్నాయి. అనంతరం, నూతన జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా డీజీపీ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన పనిస్థలం, నివాస వాతావరణం అందించడమే కాకుండా, జిల్లాలో సేవల నాణ్యతను పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని అన్ని స్థాయి అధికారులను డీజీపీ సూచించారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డితో పాటు, ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి, ఐ.జి.పి(పి అండ్ ఎల్)ఎండీ.టి.జి.పి.హెచ్.సి రమేష్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల , జిల్లా కలెక్టర్ అభిలాష పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, డిసెంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద గురువారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడుదాతల కోరిక మేరకు 375వ సారి మోసం నర్మద - మల్లేష్ కుమార్ (జర్నలిస్ట్) జ్ఞాపకార్థం ఆయన మిత్రుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, బెల్లంపల్లి జర్నలిస్టులు, జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి పాల్గొన్నారు.

# అంగన్వాడిలో చిన్నారి మృతిపై విచారణ జరుపుతున్న జిల్లా సంక్షేమ అధికారి



**మరిపెడ డిసెంబర్ 4 (జనంసాక్షి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇటుకలగడ్డ తండా అంగన్వాడీలో జరిగిన చిన్నారి చైత్ర(4 ) 10 రోజుల క్రితం అంగన్వాడీలో ఆహారం తిన్న తర్వాత అస్వస్థతకు గురై హాస్పిటల్ లో పది రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం మృతి పై తండావాసులు చిన్నారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చేస్తున్న క్రమంలో సమాచార తెలుసుకున్న జిల్లా సంక్షేమ అధికారి సబిత విచారణ చేపట్టారు. అధికారులు వస్తున్నారు అనే సమాచారంతో తండావాసులు అంతా ఏకమై మా చిన్నారి మృతికి కారణం అంగన్వాడీలో తిన్న ఆహారమే కారణమని ముక్తకంఠంతో వివరించారు. అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యం ఉందని మృతికి కారణం అంగన్వాడీలో తిన్నటువంటి ఆహారమే కారణమైనప్పటికీ వారు ప్రజలను మభ్యపెడుతూ ఇంట్లో వండుకున్నటువంటి ఆహారం కారణంగా చిన్నారి చనిపోయిందంటూ చెప్పడం చాలా బాధాకరమని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి వారి తో మాట్లాడుతూ దీనిపై లోతుగా దర్యాప్తు జరిపి కారణం ఏంటో తెలుసుకుంటామని ఆహారాన్ని వండడానికి ఉపయోగించే నీరు కూడా కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని మేము ప్రభుత్వం అందించినటువంటి ఆహార పదార్థాలలో ఎటువంటి కలుషితం లేదని వాటి కాల పరిమితి కూడా ఉందని ఏ ఒక్క దానిపై కూడా కాల పరిమితి చెల్లిపోయి లేదని అన్ని చెల్లుబాటు అయ్యే తేదీలలోనే ఉన్నాయని అన్ని పరిశీలించామని జిల్లా సంక్షేమ అధికారి వివరణ ఇచ్చారు జరిగినటువంటి సంఘటనపై సదరు అంగన్వాడీ టీచర్ కు విధులకు హాజరు కావద్దని సంక్షేమ అధికారి చెప్పినట్లు సమాచారం. వారి వెంటా మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ, ఉష సీనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు ఉన్నారు.

# గొర్రెల చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



### 1 లక్ష 60 వేల రూపాయల నగదు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన మామునూర్ ఏసిపి వెంకటేష్

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 04 (జనం సాక్షి)** గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు వీరికి సహకరించిన మరో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు సుమారు 1,60,000 (లక్ష అరవై వేల రూపాయలను) రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు:1 .బాదవత్ సాయి చరణ్ అలియాస్ సిద్దు, వయస్సు 19, ముగ్దుంపురం, నర్సంపేట, వరంగల్ జిల్లా, 2.యం.డి గౌస్ పాషా, వయస్సు 18, పోచమ్మమైదాన్, వరంగల్. 3. కోట విశ్వతేజ, వయస్సు 18, కాశీబుగ్గ, వరంగల్. 4. రాయపురం సాయి, వయస్సు 23, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లా. 5. అంగడి వెంకన్న, వయస్సు 45, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.అరెస్టు సంబంధించి మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల మధ్య గతంలో పరిచయం వుండడంతో వీరికి వచ్చే అదాయం వీరూ చేసే జల్సాలకు సరిపోకపోవడం వలన నిందితులందరు కలసి గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో పాటు ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్టు చేసిన పలుమార్లు జైలుకు తరలించడం జరిగింది. నిందితులందరు జైలు నుండి విడుదల అయిన అనంతరం వారిలో ఎలాంటి మార్పు రాకపోగా, ఇండ్లల్లో చోరీలకు పాల్పడం ద్వారా పోలీసులకు చిక్కడం జరుగుతోందిని భావించి నిందితులు తమ పంథాను మార్చుకోని గ్రామాల్లో వుండే గొర్రెలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించ వచ్చని నిందితులు నిశ్చయించుకుని నిందితులు అనుకున్న ప్రకారం ముందుగా గ్రామాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కారులను కిరాయికి తీసుకొని ఆ కార్లల్లో వచ్చి తాము ముందుగా అనుకున్న ప్రాంతానికి వెళ్ళి అక్కడ వున్న గొర్రెలను దొంగిలించి కారులోకి ఎక్కించుకోని అక్కడి నుండి తప్పించుకోని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను నిందితులు వర్ధన్న పేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారం చేసే అంగడి వెంకన్నకు విక్రయించే వారు. నిందితులు ఇదే తరహాలో నాలుగు (4) గొర్రెల దొంగతనాలు పాల్పడ్డారు. ఇందులో గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పాల్పడ్డారు. అంతేకాక గీసుకొండ పరిధిలో కొమ్మాల గ్రామ శివారులో ఇంట్లో ఎవరూ లేని ది గమనించి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ:1,05,000/- దొంగిలించారు అంతేకాక మామునూరు పరిధిలో నీ బొల్లికుంట గ్రామంలో రాత్రి వేళలో ఇండ్లలలో ఎవరూ లేనిది గమనించి రెండు ఇలా తాళాలు పగలగొట్టి కొంత డబ్బులను దొంగిలించినారు.అలా అమ్మగా వచ్చిన డబ్బు ఇదేనని నేరానికి పాల్పడగ వచ్చిన డబ్బులను పోలీసులు స్వాధీనపరచుకొని వారిని పోలీసులు నుంచి అరెస్ట్ చేయడం జరిగింది.నిందితులను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, ఎస్.ఐ కె. కుమార్, కానిస్టేబుళ్ళు విజయ్, అరవింద్, సాయి, హరి, రజని కుమార్ మరియు ఇతర సహకరించిన సిబ్బందిని మామూనూర్ ఏసీపీ అభినందిస్తూ తగిన శాఖపరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలియజేశారు.

## ఎన్సిసి ఆధ్వర్యంలో అమర సైనికుల కుటుంబాలకు విరాళాల సేకరణ



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 4(జనంసాక్షి):** స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో అమర సైనికుల కుటుంబాలకు విరాళాల సేకరణ చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. పదవ తెలంగాణ బెటాలియన్ పర్యవేక్షణలో ఈరోజు విరాళాల సేకరణ నిర్వహించినట్లు మరియు భారతదేశంలో వివిధ ఆర్మీ కంపెనీలలో పనిచేస్తూ వికలాంగులు లేదా మరణించిన సైనిక కుటుంబాలకు డిసెంబర్ మొదటి వారం దేశవ్యాప్తంగా విరాళాల సేకరణ చేపడతారని ఇది కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా సైనిక కుటుంబాల కు విరాళాలు సేకరించడం అంటే ఎంతో గౌరవం గా భావించాలని వారి యొక్క త్యాగాల ఫలితమే దేశ సుఖశాంతులకు నిలయం మని దేశ రక్షణకు వారి కుటుంబాలకు దూరమైన అమర సైనికులకు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు విరాళాల సేకరణ కళాశాలలో మరియు పబ్లిక్ ప్లేస్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, రశ్మిత, మనుష, రజిత పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ములుగు బ్యూరో,డిసెంబర్04(జనంసాక్షి):**పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు,ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక,పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని,ప్రతి గ్రామం,మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 4 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలో ప్రతి డివిజన్ లలో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గురువారం 4 వ డివిజన్ అక్షర కాలనీ,యాదవ నగర్ మరియు 9 డివిజన్ గణేష్ నగర్ లలో సూమరు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు,సీసీ డ్రైన్ లు మరియు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా వార్డులలో స్థానిక ప్రజలతో కలిస్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్క రించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని సత్కరించికుని కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రతి పనిని త్వరగతిన పూర్తిచేసేలా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతి డివిజన్లలో అభివృద్ధి పర్యటనలు చేస్తున్న క్రమంలో ప్రజలనుంచి విశేష ఆదరణ కనిపిస్తుందని అన్నారు.ఇటీవలే జరిగిన కౌన్సిలో సుమారు 30 కోట్ల ప్రతిపాదనలు జి డబ్ల్యు ఎం సి పరిధిలో గతంలోకంటే మెరుగైన సౌకర్యాలు,సంక్షేమాలు, అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని తెలిపారు.వచ్చే నెలలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మొదలుకానున్నాయని వెల్లడించారు. పనులలో కొత్త సీసీ రోడ్లకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు .వచ్చే ఏడాది చివరకి నియోజవకర్గ పరిధిలో ప్రధాన,అత్యవసర రోడ్లు,డ్రైన్ ల నిర్మాణాలు పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు.పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాల విషంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అధికారులు సైతం జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో వెళ్లి పర్యటనలు చేయాలని సూచించారునాణ్యత ప్రమాణాల్లో తేడావస్తే అధికారులు, సంబధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయాడివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ కీలక నేత మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం కాంగ్రెస్ పార్టీలో చేరిక



**పెద్ద వంగర డిసెంబర్ 04(జనం సాక్షి )**మండలం చిట్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బీజేపీ కీలక నేత మహమ్మద్ రహీం, అతను అనుచరులు గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మెట్టు నాగేష్, ధరావత్ రమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు సహస్ర ఎంపిక

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 4 (జనం సాక్షి):**జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలకు యాదగిరి సహస్ర ఎంపిక కావడంతో వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ అభినందించారు. ఈ నెల 1నుండి 3 వరకు కామారెడ్డి జిల్లా జుక్కల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటిల్లో 30 కిలోల విభాగం లో బంగారు పతకం సాధించి, న్యూఢిల్లీ లో జనవరి 10 నుండి జరుగు జాతీయ స్థాయిస్కూల్ గేమ్స్ కుస్తీ పోటిల్లో తన ప్రతిభను ప్రదర్శించనున్నారు. మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల లో 7వ తరగతి చదువు తున్న సహస్ర యాదగిరి తేజస్ 52 కేజీల విభాగంలో రెండో స్థానం సాధించిన అన్న చెల్లల ను ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ శాలవాలతో సన్మానం చేసి అభినందించారు వీరికి రెజ్లింగ్ అసోసియేషన్ తరుపున ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య ఉపాధ్యాయ బృందం సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్ ప్రమోద్, శ్రీధర్, శెంకర్, చాందు పాషా పాల్గొన్నారు.



# రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

## మంచిర్యాల డీసీపీ భాస్కర్



**బెల్లంపల్లి, డిసెంబర్ 4, (జనంసాక్షి)**గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పని మంచిర్యాల డీసీపీ భాస్కర్ హెచ్చరించారు. బుధవారం రాత్రి బెల్లంపల్లి మండలం తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలో నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్ల ఇండ్లను డీసీపీ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేసి వారి కదలికల వివరాలపై ఆరా తీశారు. వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఎటువంటి గొడవలు చేయవద్దని, ఒకవేళ ఎవరైనా గొడవలు చేసినట్లయితే పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఏ చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు మంచిర్యాల జోన్ పోలీసులు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనొక్ తాళ్ల గురిజాల ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ములుగు జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి కేకాన్ సుధీర్ రామనాధ్



**ములుగు బ్యూరో,డిసెంబర్04(జనం సాక్షి):** ములుగు జిల్లా ఎస్పి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారిక మర్యాదపూర్వక సమావేశాల భాగంగా ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకాన్ ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్విపి సూర్య చంద్ర కళ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో జిల్లా న్యాయవ్యవస్థ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం,కేసుల త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన సహకారం వంటి అంశాలపై పరస్పరంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంలో పరస్పర సహకారం కొనసాగుతుందని ఎస్పి పేర్కొన్నారు .సెషన్స్ జడ్జి సూర్య చంద్రకళ కొత్త ఎస్పి కి శుభాకాంక్షలు తెలియజేస్తారు.న్యాయవ్యవస్థ పోలీ స్ వ్యవస్థల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

## ఎన్నికల విధులు నిర్వహించేందుకు ర్యాండమైజేషన్ పూర్తి

### సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మలు తెలిపారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలోని 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు చేశారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది కలిపి మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**బెల్లంపల్లి, డిసెంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని దుబ్బపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి, దివ్యాగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెన్నెల మండలంలోని అన్ని గ్రామాల్లో టీఈఆర్పీలు, స్పెషల్ టీచర్ సర్వే చేసి 80 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించారన్నారు. వారందరికి విద్యా సౌకర్యాలు కలిపిస్తామన్నారు. భవిత సెంటర్ లో ప్రత్యేక బోధన పద్ధతులు ద్వారా విద్యను అందింస్తామన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలను తప్పక పంపాలని కోరారు. వారంలో రెండు రోజులు పిజియో తెరపి చికిత్సలు జరుగుతాయని, శారీరక వైకల్యం కలిగిన పిల్లలను పంపించాలని కోరారు. వీరికి రవాణా చార్జిలు, ఎస్కార్ట్ చార్జీలు అందిస్తామన్నారు. దివ్యాంగ పిల్లల కోసం ప్రభుత్వం తొమ్మిది లక్షల నిధులతో భవనం నిర్మాణం చేపడుతమన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రభుత్వం చాలా సౌకర్యాలు కల్పిస్తుందని, దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసికోవాలన్నారు. అనంతరం భవిత కేద్రంలోని పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు జంబి భీమేష్, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, అంగన్వాడీ టీచర్ సబితా, ఐఈఆర్పీలు మల్లన్న, రమేష్ , సిఆర్పి రాజేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగపూర్ తండా సర్పంచ్ బరిలో జాదవ్ సింధు శంకర్ దంపతులు



సారంగాపూర్, డిసెంబర్ 04:(జనం సాక్షి) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని నాగపూర్ తాండకు చెందిన జాదవ్ సింధు శంకర్ దంపతులు సర్పంచ్ పదవికి బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింధు శంకర్ గతంలో ఉప సర్పంచ్‌గా సేవలందించారు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని దంపతులు గ్రామస్థులను కోరారు. తాండాలో ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల, అభివృద్ధి పనుల వేగవంతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు.. దండు సాయన్న



**సారంగాపూర్,డిసెంబర్4(జనంసాక్షి)**సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామపంచాయతీకి ఈసారి జనరల్ రిజర్వేషన్ కేటాయించడంతో గ్రామానికి చెందిన దండు సాయన్న సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో దిగారు. ఎన్నో కార్యక్రమాలు 10 సంవత్సరాల రాజకీయ అనుభవం గ్రామంలోని అన్ని వర్గాలతో సన్నిహితంగా మేగిలిన వ్యక్తిగా ఆయనకు గ్రామస్తుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. తాను గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్తులు ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని అన్నారు ఎల్లప్పుడు ప్రజలకి అందుబాటులో ఉంటూ మౌలిక వసతులు కల్పన, సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని దండు సాయన్న హామీ ఇచ్చారు.

## హిందు దేవతలపై మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి అయ్యప్ప స్వాములు




**నిర్మల్ రూరల్, డిసెంబర్04, (జనంసాక్షి)** హిందూ దేవతలను దూషిస్తూ మాట్లాడిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హిందువులకు బే పేషరతుగా క్షమాపణ చెప్పాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణానికి చెందిన గంగోని శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో 50 మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. ప్రస్తుతం ఈ బృందం తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలను అవమానపరిచేలా మాట్లాడటం బాధాకరంగా ఉందని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని హిందూ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల హిందూసమాజం రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



## సర్పంచ్‌కి నామినేషన్ దాఖలు

**మహదేవపూర్ :డిసెంబర్ 4 (జనంసాక్షి) .** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మహదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున గురువారం రోజున మహదేపూర్ సర్పంచ్ పదవికి నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి దాఖలు చేస్తున్న బన్సోడ రాణిబాయి రామారావు.

## ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించు కోవాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్



**మల్హర్, డిసెంబర్ 04(జనం సాక్షి )**స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ జరుగుతున్న సమయంలో భూపాలపల్లి జిల్లా ఎస్పి సంకీర్త్ మల్హార్ రావు మండలం కొయ్యూరు లో గల నామినేషన్ సెంటర్ నీ సందర్శన చేసి పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి సిబ్బంది కి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు తమ ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెర్టికల్ డీస్పీ నారాయణ్ నాయక్,కొయ్యురు ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.

## గంజాయితో ముగ్గురు అరెస్ట్



**భీమదేవరపల్లి డిసెంబర్ 04( జనం సాక్షి)** అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులు గంజాయి తీసుకుంటున్నారనే సమాచారంపై ముల్కనూర్ పోలీసు సిబ్బంది దాడి చేశారు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామ శివారులో గురువారం అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు ఓ బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులనుఅదుపులోకి తీసుకునిపరీక్షించగా తెల్లని కవర్లో 100 గ్రాముల గంజాయి లభ్యమైంది.దాని విలువ సుమారు 5వేల రూపాయిలు విలువ ఉంటుందని తెలిపారు.
అదేవిధంగా వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు,ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు మద్ద అనిల్,ఎండి తాహిర్,రాచపల్లి సిద్దుగా గుర్తించారు. ముగ్గురూ హుజురాబాద్‌కు చెందినవారని తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఎల్కతుర్తిసీఐ పులిరమేష్ ఆధ్వర్యంలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు ముల్కనూర్ ఎస్సై తెలిపారు.ఈ దాడిలో కానిస్టేబుళ్లు మోహన్ బాబు,కలీం,శోభన్ బాబు,రమేష్ శివరాజ్, పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించడి గ్రామ ప్రజలకు సేవచేస్తా ఓటర్లను అభ్యర్థిస్తున్న మంచినీళ్లదుర్గయ్య



**మహదేవపూర్:డిసెంబర్ 4 (జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రావడంతో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బరిలో ఉంటున్నానని అనన్నారం లో పత్తి లోడింగ్ చేస్తున్న ఓటర్ల దగ్గరకు వేల్లి నాకు ఓటు వేసి అన్నారం సర్పంచ్‌గామంచినీళ్లు దుర్గయ్య వేడుకుంటున్నాడు.

## కబడ్డీ క్రీడాకారులకు టీషర్ట్స్ బహుకరణ



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 4 (జనం సాక్షి) :**హనుమకొండ కబడ్డీ స్టేడియం లో ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరగబోయే పురుషుల కబడ్డీ అంతర్ జిల్లాల రాష్ట్ర ఛాంపియన్షిప్ మహబూబ్ నగర్ జిల్లాలో పాల్గొనే కబడ్డీ క్రీడాకారుల జట్లకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ , కబడ్డీ అసోసియేషన్ హనుమకొండ జిల్లా చైర్మన్ సోదా రామకృష్ణ హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ఆకుల సారంగపాణి , కబడ్డీ వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అబ్దుల్లా ఖాన్ , జాయింట్ సెక్రెటరీ బండారి ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి , జాతీయ క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్రమ్ ఖాన్, జాతీయ క్రీడాకారిణి పెనుకుల రజిత టీషర్ట్స్ బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 04** (జనం సాక్షి పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని సీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ విభా గం ఏ. ఆర్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు గా పొందిన మల్లారెడ్డి, సాధిట్ అలీ,బీర్ దేవ్ లు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పూర్తి చేయడంతో పాటు పోలీస్ శాఖకు పేరు ప్రతిష్ట పెంచే విధంగా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు.

## పాస్పోర్ట్ మిస్సింగ్...లభించిన వారు సంప్రదించగలరు

**నెరడిగొండ డిసెంబర్4(జనంసాక్షి):**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ తండా గ్రామానికి చెందిన జాదవ్ వినోద్ ఇటీవల తమ గ్రామం నుండి ఇచ్చోడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రయాణం చేస్తుండగా ఆవ్యక్తికి సంబంధించిన పాస్‌పోర్ట్ నెంబర్ పి8808179 గల డాక్యుమెంట్ అనుకోకుండా మార్గమధ్యలో మిస్ అయినట్లు తెలిసింది. విలువైన వ్యక్తిగత వివరాలు ఉన్న ఈ పాస్‌పోర్ట్ తిరిగి దొరకాలని యజమాని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎవరికైనా ఈ పాస్‌పోర్ట్ లభిస్తే దయచేసి ఈ క్రింది ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని యజమాని మనవి చేస్తున్నారు. ఫోన్: బి9014668435.లభించినవారు తెలియజేస్తే బాధితునికి ఎంతో ఉపశమనం కలుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## దివ్యంగులకు స్టడీ మెటీరియల్ అందజేత

**ఖానాపూర్ రూరల్ 4 డిసెంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ పట్టణం లోని దివ్యంగుల భవిత కేంద్రంలో దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ ఆదేశానుసారం గురువారం విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్టడీమేటిరియల్ ను అందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చిటికేసి రవీందర్,ప్రధానకార్యదర్శి చిటికేసి సతీష్,కోశాధికారి సతీష్,పాల్గొన్నారు.